## పొనకల్ మేజర్ పీఠంపై కూర్చునే మహారాణి ఎవరో... నేడే స్థానిక పోరు.. అభ్యర్థుల్లో ఉత్కంఠ




జన్నారం, డిసెంబర్ 10(వుదయం విలేకరి) గురువారం నాటితో మొదటి విడత పంచాయతీ ఎన్నికల సమరానికి తెర పడనుంది.గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల లో భాగంగా జన్నారం మండలంలోని పలు గ్రామాలలో గురువారం పంచాయతీ వార్డు, మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపరిచేందుకు అభ్యర్థులు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు.స్థానిక ఎన్నికలు నువ్వా నేనా అన్నట్టుగా గ్రామాలలో ఓటర్లను డబ్బు, మద్యం, మాంసం తో పాటు అనేక రకాలుగా ఓటర్లకు ఆశ చూపి తమ వైపు తిప్పుకునేలా ప్రయత్నాలు చేస్తున్నారు.కానీ పొనకల్ మేజర్ గ్రామపంచాయతీకి ఓ ప్రత్యేకత ఉంది సర్పంచ్ బరిలో త్రిముఖ పోటీతో ఓటర్లలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.ఏది ఏమైనా నేటి సాయంత్రంతో పల్లెల్లో మొదటి వీడత పంచాయతీ ఎన్నికల సమరం ముగిసిపోనుంది. కాగా అభ్యర్థులు ఓటర్లను ఆకర్షించుకునేందుకు ఇప్పటికే పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## వైకుంఠధామంలో చికెన్ డంపింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి

**: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10,(వుదయం ప్రతినిధి), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లోని వైకుంఠధామంలో మౌలిక వసతుల కల్పనపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫర్ ఏ బెటర్ సొసైటీ సభ్యులు వైకుంఠధామంలో కనీస వసతులు కల్పించకుండా కొందరు వ్యక్తులు వైకుంఠధామం అభివృద్ధి కమిటీ పేరిట వైకుంఠధామాన్ని ఎటువంటి అభివృద్ధి చేయకపోగా, అక్రమ చికెన్ వేస్టేజ్ డంపింగ్ యార్డ్ గా వైకుంఠధామాన్ని మారుస్తున్నారని ఎమ్మెల్యే కు విన్నవించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ వైకుంఠ దామం అనేది ప్రతి వ్యక్తి జీవితంలో గౌరవప్రదమైన చివరి మజిలీ అని అలాంటి వైకుంఠధామంలో మౌలిక వసతులకు తక్షణమే నిధులు కేటాయించి స్నానపు గదులు, నీటి సరఫరాతో పాటు బోర్ మోటార్ ను బిగించి పరిశుభ్రంగా ఉంచాలని, అదే విధంగా వైకుంఠధామం ప్రవేశ ద్వారం వద్ద శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, వైకుంఠధామం లో చికెన్ వేస్టేజ్ డంపింగ్ కు పాల్పడుతున్న వారు ఎంతటి ***వారైనా*** కేసుల నమోదు చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, నిజాంపేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్, డివిజన్ అధ్యక్షులు ఉప్పు జశ్వంత్, శ్రీకర్ గుప్తా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అర్పితా ప్రకాష్, నాయకులు విజయ్ కుమార్, వై. ఎస్, రిషి, సాయికుమార్, నారాయణ గుప్తా, లలితా రెడ్డి, ఉప్పు శిల్ప, కాలనీవాసులు మోహన్ రెడ్డి, భరద్వాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి--జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



లక్షెట్టిపేట, డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి): రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన మొదటి విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గురువారం జరిగే మొదటి విడతలో జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, గత ఎన్నికలలో 85.26 శాతం ఓటింగ్ నమోదు అయిందని, ఈసారి 90 శాతం నమోదు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎంపీడిఓ సరోజ, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

## వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో కుటుంబ దత్తత కార్యక్రమం.

**ఈ కార్యక్రమం విద్యార్థులకు సువర్ణ అవకాసం.**
**ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్.**




నర్సంపేట డిసెంబర్ 10 వుదయం ప్రతినిధి. ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ఆధ్వర్యంలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు 2025-2026 బ్యాచ్ మహేశ్వరం గ్రామాన్ని "కుటుంబ దత్తత కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు ఇదొక మంచి సువర్ణ అవకాశం గా వివరించడం జరిగింది. ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి వారి యొక్క పరిసరాలు ఇతర వివరాలను సేకరించి రాబోయే నాలుగున్నర సంవత్సరాలలో వారి యొక్క ఆరోగ్య స్థాయిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని వివరించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి ఐదు కుటుంబాలను దత్తత తీసుకొని వారి వ్యక్తిగత వివరాలు వారి ఆరోగ్య పరిస్థితి ఏ స్థాయిలో ఉన్నది తెలుసుకొని రాబోయే రోజుల్లో వారి యొక్క పరిసరాలు, ఆరోగ్య పరిస్థితి మెరుగుపరుచుకునేలా చేయడమే ఈ "కుటుంబ దత్తత కార్యక్రమం" యొక్క ముఖ్య ఉద్దేశం అని వివరించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ సుజాత అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు ఈ నాలుగున్నర సంవత్సరాలు వారితో ఒక కుటుంబ సభ్యులుగా మారి వారి యొక్క జీవన విధానాలు ఆరోగ్య ని మెరుగుపరుచుకునేలా సహకరించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సుచరిత, మహేందర్ రెడ్డి, విజయకుమార్, పద్మజ, అశోక్, పంచాయతీ సెక్రెటరీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత: ఏసీపీ వసుంధర యాదవ్.

మధిర,డిసెంబర్ 10,(వుదయం ప్రతినిధి)గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ అన్నారు. మధిర మండలం మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పురస్కరించుకొని ఎన్నికల బందోబస్త్ కు కేటాయించిన పోలీస్ సిబ్బంది విధి విధానాలపై అవగాహన కార్యక్రమం మధిరలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలింగ్,ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకొవాల్సిన ముందస్తు బందోబస్తు చర్యలు చేయాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో పోలీస్ అధికారులు గ్రామాల్లో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలీస్లు జాగ్రత్తపడాలన్నారు. పోలింగ్ కేంద్రాలోకి ఓటర్లు వచ్చి వేళ్ళే మార్గాలలో వాహనాలు పార్కింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం ఇవ్వడంతో పాటు అదనపు పోలీసు బలగాలను రప్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్,ఎస్సై లక్ష్మి భార్గవి పాల్గొన్నారు.




## అశాస్త్రీయంగా (ఎన్ఎంసి) కొత్త వార్డుల విభజన.

**బిజెపి ప్రగతి నగర్**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 10,(వుదయం ప్రతినిధి),తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిని పెంచుతూ 300 డివిజన్లుగా అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాలను విభజించి ఏర్పాటు చేస్తున్న జిహెచ్ఎంసి నిర్మాణం ఆశాస్త్రీయంగా ఉందని ప్రగతి నగర్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి అన్నారు. వార్డుల విభజన ప్రణాళిక తదితర అంశాల మీద చర్చించిన సీనియర్ బిజెపి నాయకులు వార్డుల వర్గీకరణ విస్తీర్ణం మిథిలా నగర్ ప్రగతినగర్ కు అనుకూలంగా ఉంటుందని మొక్కలు చెక్కలుగా నిజాంపేట నుండి బాచుపల్లి నుండి కొంత ప్రాంతాన్ని ప్రగతినగర్ పూర్తి విస్తీర్ణంతో కలిపి డివిజన్ గా చేయటాన్ని ప్రజల పక్షాన తీవ్రంగా వ్యతిరేకించారు. పునర్విభజన మీద ప్రజలు తీవ్ర అసంతృప్తి తెలియజేసి బిజెపిని ఆశ్రయించడం జరిగిందని అన్నారు. ఇప్పుడు జిహెచ్ఎంసి విస్తరణ ముక్కలు చక్కలుగా కలపటం వలన ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఉందని దీనిమీద పునః పరిశీలించుకోవాలని, ప్రస్తుత ప్రతిపాదన ప్రకారం కార్పొరేషన్ ను నాలుగు వార్డులుగానే విభజించారు కానీ కనీసం ఆరు వార్డులు తగ్గకుండా ఏర్పాటు చేయాలని అత్యంత జనాభా నివాసం ఉండే ఈ ప్రాంతాన్ని జనాభా ప్రతిపాదికన మౌలిక వసతుల కల్పనకు అనుకూలంగా ఏర్పాటు చేయాలని పరిపాలన సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. బిజెపి ప్రగతి నగర్ డివిజన్ ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి, పార్లమెంట్ నాయకులు సుమన్ రావు జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, జిల్లా ఓబీసీ కార్యదర్శి జక్కుల రవి యాదవ్, సీనియర్ నాయకులు మందపాటి శ్రీధర్ రెడ్డి, జి.సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు పులిగిల్ల శివకుమార్ గుప్తా, యాజలి విజయ్ కుమార్, వేణుమాధవ్, ఉమామహేశ్వరరావు, కిషోర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మానవతా పరిమళం

**పేద వితంతువులకు బట్టలు పంపిణీ**



పెద్దపల్లి,డిసెంబర్10(వుదయం ప్రతినిధి) క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది.క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఉత్సవంలో ముఖ్యంగా నిరుపేద వితంతువులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ బొంకూరి షేడ్రక్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి గొప్ప బహుమతి అని తెలిపారు.సంఘ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు స్థానికులు మందిరాన్ని,పాస్టర్ షేడ్రక్,సిస్టర్ రహేలను అభినందించారు.

## ధర్మపురి మండలంలో ఎన్నికల ఖర్చులపై అవగాహన సమావేశం

ధర్మపురి డిసెంబర్ 10(వుదయం విలేకరి): ధర్మపురి మండలంలో ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణలో భాగంగా ఎన్నికల ఖర్చు సర్పంచ్ లు,పోటీదారులైన అభ్యర్థులతో అవగాహన సమావేశం రైతువేదికలో బుధవారంనిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రచార వ్యయాలు,ఖర్చుల నమోదు విధానం, అనుసరించాల్సిన నిబంధనలు, నిఘా బృందాల విధులు వంటి అంశాలను పరిశీలకుడు స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా ప్రతి అభ్యర్థి కట్టుబడి ఉండాలని సూచించారు.ఈసమావేశానికి ఎంపీడీఓ నరేష్,తహశీల్దార్ శ్రీనివాస్,ఏఈఓ,ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ బృందాలతో పాటు ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులు హాజరయ్యారు.ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణలో అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని, ఏవైనా ఉల్లంఘనలు గమనించిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకునే విషయాన్ని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.



## ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**




జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 10( వుదయం జిల్లా ప్రతినిధి ):గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ నెల 11, 14, 17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు ఓటరు స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లాలని సూచించారు.1) ఓటర్ కార్డు,2) ఆధార్ కార్డు,3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,4) ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/ బ్యాంక్ పాస్ బుక్, 5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,6) డ్రైవింగ్ లైసెన్స్,7) పాన్ కార్డ్,8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధృవీకరణ పత్రాలు,9) ఇండియన్ పాస్పోర్ట్ 10) ఫోటోతో కూడిన పెన్షన్ ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్, 18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు,లలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## కేసారపు రవి గెలుపు ఖాయం అంటున్న తాడిచర్ల గ్రామస్తులు

**గ్రామ ప్రజలను ఆకర్షిస్తున్న మేనిఫెస్టో**

**కత్తెర గుర్తుకు ఓటెయ్యండి.... గ్రామ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి.**

మంథని: తాడిచర్ల సర్పంచ్ బరిలో కేసారపు రవి ఉన్నారు. . ఒక్కసారి అవకాశం కల్పించండి ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని ఆయన ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో ప్రజలంతా ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. గడపగడపకు ప్రచారం చేస్తూ జనంతో మమేకమై ప్రభంజనంలా దూసుకువెళ్తున్నారు ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటెయ్యండి ఊరి అభివృద్ధికి కట్టుబడి ఉంటాన ని ఆయన తెలుపుతున్నారు . మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇస్తున్నారు. గ్రామంలోని నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు మమేకమవుతు నిరుపేద ప్రజల సమస్యలు తీర్చడానికి ఎన్నికల్లోకి వచ్చానని, ఆశీర్వదించాలని కేసారపు రవి ప్రజల్ని కోరుతున్నారు. కత్తెర గుర్తుకు ఓటేయాలని అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ప్రచారంలో ప్రజలతో మమేకమై ఆయన దూసుకు వెళ్తున్నారు.

# దుకాణ సముదాయాలలో పనిచేసే కార్మికులకు ఒక్కరోజు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలి

జగిత్యాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని దుకాణంలో సంస్థలు ఫ్యాక్టరీలు వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులందరికీ జగిత్యాల జిల్లాలో రెండవ ఆర్డినరీ ఎలక్షన్ గ్రామపంచాయతీలకు మూడు దఫాలుగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి సత్యప్రసాద్ ప్రకటించారు కావున వ్యాపార వాణిజ్య సంస్థల యతేదీలు 11 12 2025 14 12 2025 17 12 2025 రోజులలో మీకు సంబంధించిన మండలాలలో మీ సంస్థలలో పని చేసే కార్మికులకు దుకాణములు సంస్థల చట్టం 1988 సెక్షన్ (13) ప్రకారం వేతనంతో కూడిన ఒకరోజు సెలవును మంజూరు చేయగలరని తెలియజేయడమైనది ఇట్టి ఉత్తర్వులను ఎవరైనా యజమానులు ఉల్లంఘించినచో దుకాణములు సంస్థల చట్టం 1988 ప్రకారం తగు చర్యలు తీసుకోబడునని సహాయ కార్మిక కమిషనర్ తెలిపారు

# కోరుట్ల డిపో నుండి అయ్యప్ప శబరిమల యాత్ర కు మరో బస్ బుకింగ్

**ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప...**



కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ అంబటి శ్రీనివాస్ అయ్యప్ప గురుస్వామి ఆయ్యప్ప ఆలయ అధ్యక్షులు ఆధ్వర్యంలో కాసు క్రాంతి గురుస్వామి శ్రీరాముల శ్రీనివాస్ గురుస్వాముల వారి బృందంతో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకోవడం జరిగింది అందులో భాగంగా కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో సేవలు చాలా అద్భుతం అని అలాగే మంచి మెరుగైన డ్రైవర్లు ను ఇస్తామని మంచి నాణ్యమైన బస్సులను అందిస్తామని శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా సుఖవంతంగా ఉంటుందని ఇదివరకు శబరిమల యాత్రకు తీసుకువెళ్లిన అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చారని అలాగే పుణ్యక్షేత్రాల సందర్శనకు శబరిమల యాత్రకు బస్సులు బుక్ చేసుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరిపెల్లి రవి గౌడ్ గురు స్వామి ముంజ నాగేష్ గౌడ్ స్వామి కల్లూరు సాయి కుమార్ స్వామి గట్ల కేధర్ స్వాములు ఆఫీస్ సుపరెండెంట్ గంగారం డిప్యూటీ సుపరెండెంట్ ఫైనాన్స్ బాబు అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాధిక్ అలీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ బస్సు పాస్ ఇంచార్జ్ రమేష్ మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

# మొదటి విడత సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**ఎన్నికల నిర్వహణకు 843 మంది పోలీస్ లతో పటిష్ట బందోబస్తు...**



కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు బుధవారం బీమారం కోరుట్ల మెట్ పల్లి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి తో కలిసి సందర్శించారు ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మద్య తరలించడం జరిగిందని ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు మొదటి విడతకి సంబంధించి 1172 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ జరుగుతుందని దీనికి సంబంధించి (843) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని (46) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్ ఎస్ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అదికారులకు సిబ్బందికి దిశానిర్దేశం చేశామని పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు మందుగుండు సామాగ్రి ఇంక్ బాటిల్స్ వాటర్ బాటిల్స్ పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి డిఎస్పీలు వెంకటరమణ రాములు సిఐలు ఆర్ఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన చింతలపేట గ్రామ సర్పంచ్ చిన్నయ్య...

**చిన్నయ్యను అభినందించి శాలువాతో సత్కరించిన బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని చింతలపేట గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్నేని రఘు తో పాటు ఎలేటి నరేందర్ రెడ్డి ఈశ్వర్ నగర్ మాజీ సర్పంచ్ తుక్కా రామ్ గౌడ్ ఇందూరి సత్యం గిన్నెల శ్రీకాంత్ రాజారెడ్డి భూమేష్ సత్యం భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# రోడ్డు విస్తరణ పనుల గురించి కేంద్రమంత్రిని కలిసిన ఎంపి అరవింద్...

జగిత్యాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల నియోజకవర్గం లో రోడ్ల విస్తరణ పనుల గురించి బుధవారం కేంద్ర మంత్రిని కలిసిన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు గతంలో జగిత్యాల నియోజకవర్గం లోని జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామంలోని లో లెవెల్ బ్రిడ్జి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యం ప్రమాదాలు జరగడం జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట రోడ్డు విస్తరణ రైల్వే అండర్ పాస్ పనుల గురించి గతంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగస్రావని వినతి పత్రం అందించింది రోడ్డు పనుల గురించి వివరించడం జరిగింది నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఢిల్లీలోని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితీష్ కత్కారిని కలిసి వారికి వినతి పత్రాన్ని అందించగా సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలో పనులు చేపడుతామని హామీ ఇచ్చినట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా



పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బోగస్ రావని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ గౌడ్ గోడీకే హర్షవర్ధన్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త నయీం కూతురు ఇటీవల అనారోగ్యంతో స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఇట్టి పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాల సందర్శన...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ను బుధవారం సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులతో మాట్లాడి వారి చదువు భవిష్యత్ లక్ష్యాలు పాఠశాల పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నికలు కులం మతం ఆధారంగా జరగకూడదని అభివృద్ధి ప్రగతి కోసం జరగాలని విద్యార్థులను ప్రేరేపించారు బాగా చదువుకుని మంచి నాలెడ్జ్ సంపాదించాలని భవిష్యత్తు బలంగా నిర్మించాలని సూచించారు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురి కావద్దని ధైర్యంగా పట్టుదలతో రాసి మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని పరస్పర గౌరవం, ప్రేమతో ముందుకు సాగాలని సూచించారు చదువులో క్రీడల్లో పాఠశాల అవసరాల్లో ఎటువంటి సహాయం కావాలన్నా నన్ను సంప్రదించండని నేను మీతో ఉన్నానని భరోసా ఇచ్చారు కోరుట్లలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహాయం కొత్త సౌకర్యాల కల్పన అవసరమైన వసతులపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు యువత చదువు తేనే కోరుట్ల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని విద్యే సమాజాన్ని మార్చ గల శక్తి ఉందని తెలిపారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం...

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తేదీ 10 12 2025 బుధవారం మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ సమానత్వం సామాజిక న్యాయం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు అధ్యాపకులకు వివరించారు ఎన్ఎస్ఎస్




కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్కుమార్ యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ప్రాముఖ్యతను వివరించి యువతులు అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని సూచించారు ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ అధ్యాపకులు విద్యార్థులు మానవ హక్కులను కాపాడుతూ సమాజంలో న్యాయం గౌరవం సమానత్వం కోసం కృషి చేయాలని సంకల్పం చేశారు

# మొదటి విడత 11వ తేదీన జరిగే ఏడు మండలాల్లోని గ్రామపంచాయతీలో ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) మేడిపల్లి కథలాపూర్ మల్లాపూర్ ఇబ్రహీంపట్నం మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు సిబ్బంది బాధ్యతల పంపిణీ లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఇట్టి పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లతా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి రాజా గౌడ్ జెడ్పి సీఈఓ గౌతమ్ రెడ్డి కోరుట్ల మెట్పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి శ్రీనివాస్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ అన్నం హరిని ఎంపీడీవోలు



ఎంపీడీవోలు తహసీల్దారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసాకిట్ల పంపిణీ...

**ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరాంపురం కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 22 మంది విద్యార్థులకు నాసా కిట్లను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు ప్రతి సంవత్సరం అమెరికా నాసా వారిచే నిర్వహించే అంతరిక్షంలో జీవించడం ఎలా అనే అంశంపై 22 మంది విద్యార్థులు ఈ సంవత్సరం అందులో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి సానకిట్లను విద్యార్థులకు పంపిణీ చేసి అంతరిక్ష పరిశోధనాలలో మనం అగ్రగామిగా ఉండాలని విద్యార్థులకు సూచించారు విద్యార్థులు అందులో పాల్గొనే ప్రథమ స్థానంలో నిలవాలని కోరారు అకాడమిక్స్ లోనే కాకుండా సైన్స్ అండ్ టెక్నాలజీలో కూడా విద్యార్థులు ముందుండాలని తెలిపారు




ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాజశేఖర్ సి బ్యాచ్ ఇంచార్జ్ అనిల్ ప్రైమరీ ఇంచార్జ్ ఉమారాణి ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ ఉషారాణి నాశ ఇంచార్జ్ మురళి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జాగృతి వారపత్రిక ద్వారా పోస్టల్ సిబ్బందికి సన్మానం...

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) గత 78 సంవత్సరాలుగా జాగృతి వార పత్రిక తెలుగు పాఠకులక్కునాన్ని వినోదాన్ని పంచుతూ సమాజాన్ని జాగృతం చేస్తూ పాఠకులలో జాతీయ భావాలను పెంపొందించడమే కాకుండా మన సంస్కృతి సాంప్రదాయాలను పండగలను గురించి ప్రత్యేక వ్యాసాలతో కథనాలతో వాస్తవ విషయాలను మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలను మన ముందు ఉంచుతుంది ఈ పోస్టల్ సిబ్బంది యొక్క సేవలను గుర్తించి జాగృతి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా సన్మానించడం జరుగుతుందన్నారు సన్మాన గ్రహీతలో పోస్ట్ మాష్టర్ లోకిని గంగాధర్ క్లర్కులు పి సంతోష్ యు ఉపేంద్ర పోస్ట్ మ్యాన్ లు నారాయణ చైతన్య ఉస్మాన్ రాజేంద్రప్రసాద్ ప్యాకర్ ఎంఎ రహమాన్ లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జాగృతి పత్రిక చందాదారులు గుండు సాయి మధుకర్ వడ్లకొండ రాజగంగాధర్



గట్ల శివకుమార్ గంగుల రాజ్ కుమార్ రొండి రవికుమార్ కొమ్మనపెల్లి గంగాధర్ రొండి ధార్విక్ ఆర్యమన్ లు పాల్గొన్నారు

# షర్మిల మేకప్ స్టూడియోను ప్రారంభించిన డాక్టర్ బోగ శ్రావణి

జగిత్యాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల లో నూతనంగా ఏర్పాటు చేసిన షర్మిల మేకప్ స్టూడియో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి స్థానిక పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన స్టూడియో ను ప్రారంభించిన డాక్టర్ శ్రావణి నిర్వాహకులకు అభినందనలు తెలిపారు ఈ




కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షులు కొక్కు గంగాధర్ సింగం పద్మ కవిత కొప్పు భాస్కర్ మహేష్ గోపి పాల్గొన్నారు

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు...





కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) స్థానిక గౌతమ్ హై స్కూల్ విద్యార్థులు పంజాబ్ యూనివర్సిటీ చండీగఢ్ లో నిర్వహిస్తున్న 36వ జాతీయస్థాయి బాలికల ఆట్యా పాత్య ఆటల పోటీలకు టి భరత్ చంద్ర హేమయజ్ఞ ప్రణయ విద్యార్థులు ఎంపికయ్యారు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ గఫార్ సన్మానించి అభినందించారు అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల పోటీలో కూడా ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ ఎంఏ కీజర్ జాయింట్ సెక్రటరీ ఎంఏ అఫ్రోజ్ ఆట్యా పాత్య ప్రెసిడెంట్ వాసం నవీన్ కుమార్ సెక్రటరీ కొక్కుల రాజేష్ ప్రిన్సిపాల్ గోపి మారసి క్రిస్టినా వ్యాయామ ఉపాధ్యాయులు బి వేణుగోపాల్ విజయ నాయక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# అయ్యప్ప మహా పడిపూజలో జువ్వాడి బ్రదర్స్...





మెట్ పల్లి డిసెంబర్ 10 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అవుట్ల లక్ష్మణ్ గురు స్వామి పడిపూజ నిర్వహించారు ఎట్టి పడిపూజ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింహారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావును విచ్చేసి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారిని అవుట్ల లక్ష్మణ్ గురు స్వామి శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లతో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టిలింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యులు ఆకుల రంగారెడ్డి బాసెట్టి హరీష్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరు వెంకటేష్ విష్ణు హర్షవర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం రామోజీపేట గ్రామానికి చెందిన ఆయిల్నేని ఎర్రారెడ్డి నారాయణరెడ్డి ల తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం రామోజీపేట లోని భారీ స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ ఈ పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు పలువురు నాయకులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నిక ప్రచారంలో డాక్టర్ బోగ శ్రావణి



జగిత్యాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం మహితాపూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి రాజనాల సుందరి జయానందం కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ మాజీ ఎంపీటీసీ రాజనాల మధు తొగిటి లక్ష్మీనారాయణ మోత్కూరి శ్రీనివాస్ పడిగల హరీష్ దొంగ లింగారెడ్డి కొల్ల కృష్ణారెడ్డి పాలడుగు ఆనందం తొంగిట నవీన్ పాలడుగు లింగారెడ్డి శివానీతి కిష్టయ్య రమ్య మహిపాల్ దుంపల రజిత తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రులు గడ్కరీ అశ్విని వైష్ణవ్ లను కలిసిన ఎంపీ అర్వింద్

## పలు సమస్యలపై విన్నపాలు...

## సానుకూలంగా స్పందించిన మంత్రులు...

కోరుట్ల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ కార్యాలయంలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ అశ్విని వైష్ణవ్ లను వేర్వేరుగా కలిశారు ఈ సందర్భంగా నిజామాబాద్ జగిత్యాల జిల్లాలకు సంబంధించి పలు విజ్ఞప్తులను అందజేశారు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిక్తెకలిసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో పిట్ లైన్ ల ఏర్పాటు పార్లమెంట్ పరిధి గుండా పలు రైళ్ల పొడగింపులు వందే భారత్ సహా పలు నూతన రైళ్ల మంజూరు అయ్యప్ప స్వాముల కొరకు కొల్లాంకు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు అదే విధంగా కేంద్ర జాతీయ రహదారులు రవాణా శాఖ మంత్రి గడ్కరీ ని కలిసి జగిత్యాల జిల్లాలో ఎన్ హెచ్ 61,63 లలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం అంబారీపేట అంతర్గాం గ్రామాల వద్ద ఫ్లై ఓవర్లు అండర్ పాసుల నిర్మాణాలు చేపట్టాల్సిందిగా కోరారు మంజూరుకు తక్షణమే మౌఖికంగా హామీ ఇచ్చి సాంకేతికంగా మంజూరుకు తక్షణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు అనంతరం కేంద్ర గిరిజన శాఖ సహాయ మంత్రి దుర్గా దాస్ ఉయికే ను సైతం కలిసిన ఎంపీ జగిత్యాల జిల్లాలో బోర్నపల్లి నుండి జగన్నాథపూర్ వరకు హై లెవెల్ బ్రిడ్జిని చేపట్టాలని కోరగా గిరిజన మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మంత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



# మెడికల్ కాలేజీ సుదర్శన...

## ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

జగిత్యాల డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీని సందర్శించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లాలో కొనసాగుతున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించిన సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే విజన్ తోనే కేవలం మూడు మెడికల్ కాలేజీలు ఉన్న రాష్ట్రాన్ని కేసిఆర్ 33 మెడికల్ కాలేజీల రాష్ట్రంగా మార్చారని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఎక్కడికో వెళ్లి చదవాల్సిన ఇబ్బందులు లేకుండా తమ జిల్లాల్లోనే అత్యుత్తమ వైద్య విద్య అందించాలనే సంకల్పంతో ఈ కాలేజీలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన జగిత్యాల మెడికల్ కాలేజీకి సంబంధించిన హాస్టల్ కాలేజీ భవనాలు లాబ్ లు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాలు పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు ఈ ప్రాజెక్టు 80శాతం మేరకు కేసిఆర్ పూర్తి చేసి వెళ్లారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కనీస కదలిక కూడా చూపకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులకు సురక్షిత హాస్టళ్ళు పూర్తి స్థాయి క్లాస్‌రూమ్స్ ల్యాబ్ పరికరాలు బోధన సిబ్బంది ఆల్ థిస్ ఆర్ బేసిక్ నీడ్స్ వీటిని కూడా అందించలేకపోవడం అంటే ఈ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని మండిపడ్డారు మేము మీ ఫ్యూచర్ సిటీ కి పూర్తి స్థాయిలో సపోర్ట్ చేస్తాం కానీ ముందుగా ఈ రాష్ట్రం భవిష్యత్తు అయిన విద్యార్థుల కోసం మెడికల్ కాలేజీలను అత్యంత వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆరోగ్యశాఖ మంత్రి ని వేడుకుంటున్నామన్నారు



మంచి వైద్యులు తయారవ్వాలంటే వారికి మంచి విద్య మంచి వాతావరణం మంచి సదుపాయాలు అందించడం ప్రభుత్వ ధర్మం దయచేసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జగిత్యాల మెడికల్ కాలేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

# వయోధికులకు అండగా ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్...

## నేడు ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం...

## వయోధికుల హక్కుల పరిరక్షణ దినం...



జగిత్యాల డిసెంబర్ 10 (నంద్యాడపు శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ లో వారి సమస్యల పరిష్కారంలో దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ నేడు డిసెంబర్ 11 ను 9వ ఆవిర్భావ దినోత్సవం వయోధికుల హక్కుల పరిరక్షణ దినోత్సవంగా ఏటా నిర్వహిస్తోంది ఈ సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి లో నేడు టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యఅతిథిగా గౌరవ అతిథిగా రాష్ట్ర సీనియర్ సిటీజన్స్ సంక్షేమ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ అతిథులుగా రిటైర్డ్ జస్టిస్ బి చంద్ర కుమార్ మాజీ ఎమ్మెల్యే ఎన్ ఏస్ వి ప్రభాకర్ మాజీ ఎమ్మెల్సీ ఎమ్ కోదండరాం సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనిత రామ్ చంద్రన్ సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజ ప్రొఫెసర్ మానస చెన్నప్పలు ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొంటారు సర్కారు వయోవృద్ధులకు భరోసా కల్పించేందుకు వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నప్పటికీ వేధింపులు ఆగడం లేదు ఇట్టి పరిస్థితుల్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు ఆధ్వర్యంలో 2016 డిసెంబర్ 11 న హైదరాబాద్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ప్రారంభం అయ్యింది 33 జిల్లాల్లో సైతం ప్రారంభించబడి వయోధికుల హక్కుల పరిరక్షణకు సమస్యల పరిష్కారంకు కృషి జరుగుతోంది జగిత్యాల జిల్లాలో అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు అహర్నిశలు వృద్ధుల సంరక్షణ అంశాల్లో అహర్నిశలు కృషి చేస్తున్నారు ప్రభుత్వం ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనప్పటికీ హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పి హన్మంత్ రెడ్డి వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ బొబ్బటి కరుణ కోరుట్ల డివిజన్ లో పబ్బా శివానందం రాజ్ మోహన్ లక్ష్మీ నారాయణ మెట్ పల్లి డివిజన్ లో వొజ్జల బుచ్చిరెడ్డి సౌడల కమలాకర్ స్వామి తదితరులు కృషి చేస్తున్నారు బాధిత వృద్ధుల అవగాహన కోసం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2011 గురించి మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన ప్రయోజనకర సవరణలను ఇలా తెలిపారు రాష్ట్రంలోని వయోవృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ చట్టం-2011లో పలు ప్రయోజనకర కీలక సవరణలను సైతం ప్రభుత్వం చేసింది సంరక్షణను పట్టించుకోని తమ పిల్లల నుంచి ఇప్పటి వరకు గిఫ్ట్‌గా ఇచ్చిన ఆస్తులనే తీసుకొనే అవకాశం ఉండగా తాజాగా ఇకపై రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులనూ తిరిగి తమ పేరిట బదలాయించుకునేలా చట్టాన్ని సవరించింది అదీగాక ట్రిబ్యునల్ ఉత్తర్వుల అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ఆర్డీవోలకు అధికారాలను కట్టబెట్టింది గతంలో తల్లిదండ్రులు వృద్ధుల మెయింటెనెన్స్ ట్రిబ్యునల్ లోనే ఆస్తుల బదాలయింపు అంశం కూడా ఉండేది ఆర్డీవో లైన ట్రిబ్యునల్ చైర్మన్ లు ఫిర్యాదులను స్వీకరించేవారు అక్కడ న్యాయం జరగకపోతే అప్పిలేట్ అధికారి అయిన కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకొనే అవకాశం ఉన్నది ప్రస్తుతం ఆర్డీవో వద్ద మెయింటెనెన్స్ ఫిర్యాదులను మాత్రమే స్వీకరిస్తున్నారు ఆస్తుల బదలాయింపు అంశాన్ని పరిష్కరించే బాధ్యతను కలెక్టర్‌కు ఉంది జీవన భృతిని పెంచాలని కోరుతూ తల్లిదండ్రులు వృద్ధులు తిరిగి ట్రిబ్యునల్ లను ఆశ్రయించవచ్చు అప్పిలేట్ అధికారి కలెక్టర్ ట్రిబ్యునల్ అధికారులైన ఆర్డీవో లు పోలీసులకు ఉత్తర్వులను జారీ చేసి ట్రిబ్యునల్ తీర్పును అమలు చేస్తారు తెలంగాణ మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ చట్టం-2011 ప్రకారం తల్లిదండ్రులు వృద్ధులను నిరాదరణకు గురి చేసినా జీవన భృతి కల్పించని పిల్లల నుంచి గిఫ్ట్‌గా రాసిచ్చిన ఆస్తులను మాత్రమే ఇప్పటి వరకు వెనక్కి తీసుకొనే అవకాశం ఉన్నది కానీ ప్రస్తుతం ఆ గిఫ్ట్ డీడ్ ఆస్తులతో పాటు రిజిస్ట్రేషన్ చేసిన ఆస్తులను కూడా వెనక్కి తీసుకొనేలా చట్టాన్ని ప్రభుత్వం సవరించింది ఇప్పటి వరకు ట్రిబ్యునల్‌లో దాఖలైన ఫిర్యాదుల పరిష్కారానికి గతంలో నిర్ణీత కాల పరిమితి లేదు ప్రస్తుతం 90 రోజుల్లోగా పరిష్కరించాలి కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మరో 30 రోజులు పొడగించవచ్చు నిజా నిజాల నిర్ధారణకు సదరు ఫిర్యాదును ఆర్డీవోకు పంపించాలి కలెక్టర్ ఉత్తర్వులు అందిన వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరిపి 60 రోజుల్లోగా ఆర్డీవో తన నివేదిక కలెక్టర్‌కు అందజేయాల్సి ఉంటుంది వృద్ధులను వేధింపులను గురి చేస్తున్న వారిలో రాష్ట్రంలో కొడుకులు 60 శాతం కోడళు 26 శాతం కూతుళ్లు 14 శాతం ఉన్నారు రాష్ట్రంలో వయోవృద్ధులైన తల్లిదండ్రులను వివిధ రకాల వేధింపులకు గురి చేస్తున్నారు ఆస్తి లాక్కొని తల్లిదండ్రులను గెంటేస్తున్నవారున్నారు తిండి పెట్టకుండా నరకం చూపించిన కొడుకులున్నారు సూటిపోటి మాటలతో క్షోభకు గురి చేసిన వారున్నారు అంత్యక్రియలకు కూడా రాని కఠినాత్ములున్నారు వేధిస్తే చర్యలు తప్పవు వృద్ధులు సంతోషకరమైన జీవనాన్ని గడిపేందుకు కావాల్సిన చర్యలన్నీ ప్రభుత్వం చేపడుతు వృద్ధుల భద్రత సంక్షేమం హకుల పరి రక్షణకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు సాగుతున్నదని తల్లిదండ్రులను నిరాదరిస్తే ఉద్యోగుల వేతనాల్లోంచి 10 శాతం తల్లిదండ్రులకు చెల్లించేలా త్వరలోనే ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల మా అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని జగిత్యాల జిల్లా తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ వివరించారు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ వయోవృద్ధుల కు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తున్నారు వృద్ధుల సంక్షేమానికి టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు వినతి పై ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అనేక పకడ్బందీ చర్యలు చేపట్టిందని వాటిపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు వృద్ధులను ప్రేమతో చూడాలని వృద్ధులను ఇబ్బందికి గురి చేసిన వారు చట్ట పరమైన చర్యలకు గురవుతారని హరి ఆశోక్ కుమార్ సూచిస్తున్నారు జగిత్యాల జిల్లాలో కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల డివిజన్ ఆర్డీవో పులి మధుసూదన్ కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి మెట్ పల్లి ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ లు వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తుండడంతో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను నెంబర్ వన్ గా నిలిచింది ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలతో మరింత వృద్ధుల సంరక్షణకు అహర్నిశలు కృషిలిహరి ఆశోక్ కుమార్ జిల్లా అధ్యక్షులు సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లాలిజిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన జగిత్యాల ఆర్డీవో పి మధుసూదన్ కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి మెట్ పల్లి ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ లు వయోవృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్నారు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీ నర్సింహారావు కృషి తో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రభుత్వం కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న వృద్ధాశ్రమాలు ఊరట నిచ్చేలా జిల్లాల్లో మా సంఘ భవనాలకు ప్రభుత్వ స్థలం నిధులు మంజూరు మినహాయించాలి నేడు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగే తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలని వయోధికులను కోరుతున్నాంలితల్లిదండ్రులను విస్మరించే వారు శిక్షార్హులేలిలిజగిత్యాల ఆర్డీవో పి మధుసూదనవయోవృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదే విస్మరిస్తే వారు శిక్షార్హులే వయోవృద్ధుల కేసులు సత్వరం పరిష్కరిస్తున్నాం జిల్లా సీనియర్ సిటీజన్స్ సంఘ అధ్యక్షులు హరి ఆశోక్ కేసులు దాఖలు చేయిస్తున్నారు పలు కేసుల్లో మా దగ్గరకు రాక ముందే కౌన్సెలింగ్ చేస్తూ పరిష్కారం చేస్తున్నందుకు వారికి అభినందనలు కన్నవారిని నిరాదరిస్తే 6నెలల జైలు శిక్ష జరిమానా విధించే వీలుంది.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ని గెలిపించండి

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి):**



17 వ తేదీన జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కోడిపెల్లి చిన్న మల్లయ్య సర్పంచ్ అభ్యర్థి ని గెలిపించాలని అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ప్రజలను కోరారు బుధవారం అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ బలపరిచిన కోడిపెల్లి చిన్న మల్లయ్య సర్పంచ్ అభ్యర్థితో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ మల్లయ్య ను గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని సర్పంచ్ అభ్యర్థి మల్లయ్య ప్రజలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటాడనీ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి శ్రీను బాబు సహాయ సహకారాలతో అన్నారం గ్రామంను అభివృద్ధి చేస్తాడని డిసెంబర్ 17 న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మంచినీళ్లు దుర్గయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బాపురెడ్డి, మహాదేవపూర్ మండల యూత్ అధ్యక్షుడు వర్ష వేణి నగేష్, కాంగ్రెస్ నాయకులు ఆకుదారి మల్లేష్, శేఖర్, స్వామి, హరీష్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను వేగవంతం చేయాలి

- **అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి):**



ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను వేగవంతం చేయాలి అని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు బుధవారం ఆయన మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్, సురారం, మహదేవ్‌పూర్ మరియు కాళేశ్వరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్శనలో ధాన్యం కొనుగోలు కార్యకలాపాలను వేగవంతం చేయాలని సంబంధిత కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్లిలను ఆదేశించారు. రైతులు తీసుకు వస్తున్న ధాన్యం తేమ శాతం రోజువారీగా నిర్ధారించి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను తప్పనిసరిగా 24 గంటలలోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు మాయిశ్చర్ అప్‌డేషన్ రిజిస్టర్ మరియు డైలీప్రొక్యూర్మెంట్ అప్‌డేషన్ రిజిస్టర్లను పరిశీలించి, రికార్డుల నిర్వహణలో ఖచ్చితత్వం, పారదర్శకత మరియు సమయానుకూల సంరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, డిసిఓ వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు

**గద్వాల డిసెంబర్ 10, (వుదయం ప్రతినిధి);**



గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే గద్వాల, ధరూర్, గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నట్లు తెలిపారు. రెండవ విడతలో ఐజ, మల్దకల్, రాజోలి, వడ్డేపల్లి మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివారం, ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. మూడవ విడతలో ఎన్నికలు జరిగే ఆలంపూర్, ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవల్లి, మానవపాడు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు

- **జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు**

**గద్వాల డిసెంబర్ 10,(వు దయం ప్రతినిధి):**



జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలు గద్వాల, ధరూర్, గట్టు, కె. టి. దొడ్డి మండలాల్లో 11122025న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడమైనదని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో 163 బి ఎన్ ఎస్ ఎస్. (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు. పోలింగ్‌కు ముందు నుండి అనగా 09122025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్, రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి, స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి.ఓటు వేయడానికి బూత్ లోకి వచ్చే వారికి ఇచ్చే చీటీ లో వర్డ్ నెంబర్, ఓటరు క్రమ సంఖ్య ను రాసి ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే రాసి/ ముద్రించాలి. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 09వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 10:00 వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ ( ఓటర్ కార్డు, ఆధార్ కార్డు ఇటిసి ..) మాత్రమే అనుమతించ బడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకురావడానికి అనుమతి లేదు.పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా వెంటనే తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేయబడుతుంది. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరడమైనదని తెలియజేశారు.

# గండీడ్ జోనల్ అధికారికి షోకాజ్ నోటీస్ జారీ

**మహబూబ్ నగర్ డిసెంబర్10,(వుదయం ప్రతినిధి):**



మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించిన గండీడ్ మండలం లో జోనల్ అధికారికి జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి షోకాజ్ నోటీస్ జారీ చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గండీడ్ మండలం లో విశ్వ భారతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి పోలింగ్ బృందాలకు సామాగ్రి పంపిణీ పర్యవేక్షించారు.కలెక్టర్ ఉదయం 10.30. గంటలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించిన సమయంలో జోనల్ అధికారిగా నియమించిన పంచాయతీ రాజ్, ఏ. ఈ గండీడ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు రాక పోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం కారణంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఎన్నికల విధుల్లో నియమించిన అధికారులు,సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్

**మహబూబ్ నగర్ డిసెంబర్9 ,(వుదయం ప్రతినిధి):**



మహబూబ్ నగర్ జిల్లాలో 5 మండలాలలో మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి తెలిపారు.స్టేజ్ 1 అధికారులకు,స్టేజ్ 2 అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, గ్రామపంచాయతీ ఎన్నికల పరిశీలకులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్.పి. డి.జానకి మాట్లాడుతూ పోలింగ్ సజావుగా జరిగేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేశామని,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో స్ట్రైకింగ్,ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేశానని తెలిపారు.సాధారణ ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి, ఐ. ఏ.ఎస్ అధికారిణి మాట్లాడుతూ వెబ్ కాస్టింగ్ కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని, తెలిపారుఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పోలింగ్ రోజున 9, 11,1 గంటకు పంపించే పోలింగ్ శాతాన్ని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఫార్మాట్ లలో సరైన సమయంలో పంపించేందుకు బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఫలితాలను ఎప్పటికప్పుడు టీ పోల్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల సందర్భంగా కలెక్టర్లు ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు మరోసారి సమీక్షించుకోవాలని, ఇందుకు అవసరమైన టీమ్స్, వారికి అందజేసే ఫారాలు,వెబ్ కాస్టింగ్, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ శాతం, పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల ప్రచారం ముగింపు, మద్యంపై నిషేధం, ఓటర్లు ఓటు వేసేందుకు 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒక దాన్ని చూపించే విషయం అన్నింటిపై సమీక్షించారు .ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు టి పోల్ లో ఉంచాలని అన్నారు. తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఎస్సారెస్పీ సాధించిన ఘనత బీఎన్ రెడ్డిదే

- **రెండో దశ కాలువకు ఆయన పేరు పెట్టాల్సిందే..**
- **బీఎన్ ఆలోచన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో వక్తల తీర్మానం**
- **సదస్సులో పాల్గొన్న వివిధ వర్గాల ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు**

**పంజాగుట్టా,డిసెంబర్ 10 (వుదయం జిల్లా ప్రతినిధి):**




ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి జలాల కోసం సుదీర్ఘ పోరాటం చేసిన ఘనుడు కామ్రేడ్ బీమిరెడ్డి నర్సింహా రెడ్డి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఎస్సారెస్పీ కాల్వ కోసం ఆయన నిరంతరం శ్రమించారని, అప్పటి పాలకులను ఒప్పించి తెలంగాణలో గోదావరి నీళ్లు పారించిన ఘనత బీఎన్‌కే దక్కుతుందని, అందుకే ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టాలని వక్తలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ రెండో దశ కాలువకు దామోదర్‌రెడ్డి పేరుతో జారీ చేసిన జీఓను ఉపసంహరించి, ప్రభుత్వం కొత్త జీఓను జారీ చేయాలన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో 'బీఎన్ ఆలోచన వేదిక' ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాక్షి మీడియా ఎడిటోరియల్ డైరెక్టర్ వర్ధెల్లి మురళి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో చేసిన తీర్మానాన్ని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరి శంకర్ ప్రతిపాదించారు. మిగతా ప్రతినిధులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఎస్‌ఆర్ఎస్పీ రెండో దశ కాలువకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరారు. త్వరలో నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతోసహా కలిసి వచ్చే పార్టీలు, ప్రజాసంఘాల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేయాలని వక్తల పేర్కొన్నారు. దీన్ని సాధించేంత వరకు దశల వారీగా పోరాట కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ ఖరారు చేయాలని బీఎన్ ఆలోచనా వేదిక నిర్ణయించింది. బీఎన్ సంస్మరణ సభలో కాంగ్రెస్ నేతలు, మాజీ మంత్రులు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి ఎస్ఆర్ఎస్పీ రెండో దశ కాలువకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టేలా ..కృషి చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్నికూడా వక్తలు గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల చరిత్ర బావితరాలకు తెలిసేలా..ఒక స్మారక కేంద్రాన్ని కూడా తెలంగాణలో ఏర్పాటు చేయాలన్నారు.

**సూర్యాపేట జిల్లాకు బీఎన్‌రెడ్డి పేరు పెట్టాలి**

మన తెలంగాణ /పంజాగుట్ట : దేశంలో భూ సంస్కరణల అమలు కోసం పోరాడిన భీమిరెడ్డి పేరున సూర్యాపేట జిల్లాకు 'భీమిరెడ్డి నరసింహారెడ్డి సూర్యాపేట జిల్లా'గా నామకరణం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు కోరారు. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన ఆ మహనీయుడి పేరున భీమిరెడ్డి నరసింహారెడ్డి విజ్ఞాన పరిశోధన కేంద్రాన్ని సూర్యాపేట జిల్లాలో నెలకొల్పాలన్నారు. ఆర్థిక రాజకీయ సామాజిక వ్యవసాయ రంగాలపై పరిశోధనలకు ఆలవాలంగా ఆ కేంద్రాన్ని తీర్చిదిద్దాలని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణాలు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశోధన కేంద్రానికి అనుబంధంగా సూర్యాపేట జిల్లాలో భీమిరెడ్డి వ్యవసాయ కళాశాల వ్యవసాయ పరిశోధన కేంద్రం నెలకొల్పాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీకి బీఎన్ రెడ్డి పేరు పెట్టాలని పేర్కొంది. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు రెండో దశ ద్వారా ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం వరంగల్ జిల్లాలకు 4.40 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలని బీఎన్ డిమాండ్ చేశారన్నారు. అందులో భాగంగా ఎస్ఆర్ఎస్పీ రెండవ దశ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయించారన్నారు. గోదావరి నీళ్లతో నా గొంతు తడిసిన తరువాతే కన్నుమూస్తానని చెప్పి సాధించిన ఘనత బీఎన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ఎస్ఆర్ఎస్పీ కాలువకు బీఎన్‌రెడ్డి పేరు పేట్టాలని రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ, ప్రజాకవి గోరటి వెంకన్న, సీనియర్ జర్నలిస్టులు కె.రామచంద్రమూర్తి, అల్లం నారాయణ, కె.శ్రీనివాస్, టంకశాల అశోక్, కట్టా శేఖర్‌రెడ్డి, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, బీఎన్ కమారుడు బీఎన్ ప్రభాకర్‌రెడ్డి, తెలంగాణ రిసోర్స్‌సెంటర్ వ్యవస్థాపకుడు, సామాజిక కార్యకర్త వేదకుమార్, సినీ డైరెక్టర్ ఎస్.శంకర్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి, రవికాంత్‌రెడ్డి, మాజీ ప్రొఫెసర్ కట్టా భగవంత్‌రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వినాయకరెడ్డి, భారత్ ఇంజనీరింగ్ కాలేజీ అధినేత వేణుగోపాల్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి తాటి రమేష్, ప్రముఖులు కొత్తగట్టు మల్లయ్య, దేగల జనార్దన్, నల్లకుంట అయోధ్య, మేకల శ్రీనివాస్‌రావు, సుధాకర్‌రెడ్డి, వర్ధెల్లి వెంకటేశ్వర్లు, టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి మారుతిసాగర్ తదితరులు మాట్లాడారు.

# మద్దునూర్ శివారులో ద్విచక్ర వాహనం దగ్ధం

**ధర్మపురి డిసెంబర్ 10,(వుదయం విలేకరి):**



బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామశివారులో బుధవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. స్థానికుడు గొల్లపెల్లి జగ్గయ్యకు చెందిన ద్విచక్రవాహనంలో ఇంజిన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో రన్నింగ్‌లోనే మంటలు చెలరేగాయి. వాగు లోలెవల్ వంతెన వద్ద వాహనం నుండి వేడి ఎక్కువగా రావడంతో ఆపి చూసే లోపే మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన జగ్గయ్య వాహనాన్ని పక్కకు నెట్టేసి ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. మంటలు ఆర్పే ప్రయత్నాలు ఫలించకపోవడంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. వాహనం కొనుగోలు చేసి కొన్ని నెలలు మాత్రమే అయ్యాయని బాధితుడు తెలిపారు.

# ఘనం.. పీవీ వనం



ఆయిల్ పామ్ చెట్టు దాదాపు ఈత చెట్లను పోలి ఉంటుంది. పామాయిల్ చెట్టు పుట్టిల్లు దక్షిణాఫ్రికా. అక్కడి నుంచి ఇతర ఖండాలకు విస్తరించింది. పామాయిల్‌ను అయిదు వేల సంవత్సరాల క్రితం నుంచే ఉపయోగిస్తున్నట్టుగా చరిత్ర చెబుతున్నది. ప్రాచీన కాలంలో పామాయిల్ పండ్లను దంచి, వేడినీళ్లలో మరిగించి గుజ్జును పిండి నూనె తీసి వంటల్లో వాడేవారట. నేడు పామాయిల్‌ని వంటనూనెగా ప్రపంచవ్యాప్తంగా ఉపయోగిస్తున్నారు. మలేషియా, ఇండోనేషియాలలో వాణిజ్య పంటగా పెంచడం వల్ల ఆయా దేశాల ఆర్థిక పరిస్థితి మెరుగైందని అంచనా. దానికి కారణం వంట నూనెల్లో మిగతా నూనెలకన్నా తక్కువ ధరలో పామాయిల్ అందరికీ అందుబాటులో ఉంటుంది. ఇది పామే కుటుంబానికి చెందినది. నూనె ఉత్పత్తికి మూలమైన కొవ్వుని కలిగిన కాయలు కాస్తుంది కాబట్టి పామాయిల్ చెట్టనే పేరు వచ్చింది.

# ప్రజా సేవే నా రాజకీయానికి పునాది

- **నన్ను ఆశీర్వదిస్తే అభివృద్ధిని కాగితాల మీద కాదు**
- **ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా**
- **తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీడీ సైదమ్మ**

**సూర్యాపేట డిసెంబర్ 10(వుదయం ప్రతినిధి ):**




గ్రామం సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని తిమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీడి సైదమ్మ స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆశలు, అవసరాలు తీర్చేందుకు పగలు రేయి తేడా లేకుండా కష్టపడతానని అన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం, ప్రతి కుటుంబం అభివృద్ధే అసలు ధ్యేయమనీ జీడి సైదమ్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామం ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా అని,ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కార్యక్రమాలు చేపడతా" అని తెలిపారు. యువత, మహిళలకు ప్రత్యేక ప్రణాళికలు ఉపాధినైపుణ్య శిక్షణలు అందచేయనున్న జీడి సైదమ్మ యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం సహాయక బృందాల బలోపేతం, వృద్ధులు, రైతులకు సకాలంలో ప్రభుత్వం పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారని, నమ్మకం "ప్రజా సేవే నా రాజకీయానికి పునాది" అని జీడి సైదమ్మ అన్నారు. తనను ఆశీర్వదిస్తే, అభివృద్ధిని కాగితాల మీదకాదు... ప్రతి ఇంటి ముందు కనిపించేలా చేసి చూపుతా" అని జీడి సైదమ్మ ప్రజల్ని కోరారు.

# కందుకూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గొర్ల వెంకటప్పారెడ్డి

- **గెలిపించండి అభివృద్ధి చేస్తాను**

**వేంసూరు డిసెంబర్ 10 ,(తెలంగాణ ఎక్స్ ప్రెస్) ;**



వేంసూర్ మండల పరిధిలోని కందుకూరు లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు బుల్లి బాబు యువసేన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గొర్ల వెంకటప్పారెడ్డి ఈ సందర్భంగా తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా వెంకట ప్పారెడ్డి మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో కందుకూరు గ్రామ అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **కలెక్టర్ విజయేంది రా బోయ**

**మహబూబ్ నగర్ డిసెంబర్10,(వుదయం ప్రతినిధి):**




జిల్లాలో ఈ నెల 11ననిర్వహించే తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. తొలి దశలో గండీడ్, మహమ్మదాబాద్, నవాబ్‌పేట్, రాజాపూర్, మహబూబ్ నగర్, ఐదు మండలాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డ్ సభ్యుల ఎన్నికలు జరగనున్నట్లు,ఉదయం 7 గంటల నుండి 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని,మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని ,ఉప సర్పంచ్ పరీక్ష ఎన్నిక కూడా పూర్తి అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం తొలి దశలో ఎన్నికలు జరుగనున్న గండీడ్, మొహమ్మదాబాద్, రాజాపూర్, మహబూబ్ నగర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా, జరిగేందుకు అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. 5 మండలాల్లో 139 జి.పి.లలో,1188 వార్డ్ సభ్యుల స్థానాలకు గాను 10 జి.పి.లలో ,264 వార్డ్ సభ్యుల స్థానాలు ఏకగ్రవం జరుగగా 129 గ్రామ పంచాయతీలలో 923 వార్డ్ సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. మొత్తం 3,097 మంది పి.ఓ,ఓ.పి.ఓ లు పోలింగ్ సిబ్బంది నియామకం చేసినట్లు తెలిపారు. అలాగే పర్యవేక్షణ కోసం 34 జోన్లకు రిజర్వ్ తో కలిపి 38 మంది జోనల్ అధికారులు,46 రూట్ లకు 48 రూట్ అధికారులు రిజర్వ్ తో కలిపి నియమించినట్టు ఆమె తెలిపారు. పోలింగ్ సామగ్రి ఇప్పటికే అన్ని డి ఆర్ సి కేంద్రాలనుండి పంపిణీ అయితున్నందున. పిఓఎస్, ఓపిఓఎస్ సామగ్రిని తీసుకున్న తర్వాత తమ నియమిత పోలింగ్ స్టేషన్లకు చేరి పోలింగ్ కంపార్ట్మెంట్ పోలింగ్ ప్రాంగణం గుర్తించి, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కు,మైక్రో ఆబ్జర్వర్ లను నియమించి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తొలి విడత 5 మండలాల్లో 1,60,308 ఓటర్లు ఉన్నారని తెలిపారు .129 సర్పంచ్ లకు 433 మంది,923 వార్డ్ సభ్యుల కు 2459 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లా కలెక్టర్ వెంట ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్ లు తదితరులు ఉన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్ణీత సమయానికి పూర్తి కావాలి

- **సమస్యలు ఎప్పటికప్పుడు వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయాలి.**
- **సంబంధిత అధికారులు వాటిని వెంటనే పరిష్కరించాలి.**
- **మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.**

**మధిర,డిసెంబర్10,(వుదయం ప్రతినిధి);**




మధిర పట్టణంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అన్ని నిర్ణత సమయానికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు.బుధవారం సాయంత్రం ఆయన మధిర క్యాంపు కార్యాలయంలో మధిర మున్సిపాలిటీకి సంబంధించిన అభివృద్ధి పనుల ప్రగతిపై వివిధ శాఖ అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు.కింది స్థాయిలో పనిచేసే అధికారులు సమస్యలను ఎప్పటికప్పుడు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయాలి. ఉన్నతాధికారులు వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను క్వాలిటీ అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎప్పుడు మొదలుపెట్టారు? ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి? నిర్ణీత సమయానికి పనులు పూర్తి కావాలంటే ఏ తరహాలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ స్పందించాల్సిన తీరుపై డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు.పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని ఎప్పటికప్పుడు థర్డ్ పార్టీ ఏజెన్సీతో క్వాలిటీ చెక్ జరగాలని మున్సిపల్ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనుల్లో అలస్యం జరిగితే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితులు ఉంటాయని ఆ పరిస్థితి ఏర్పడవద్దని డిప్యూటీ సీఎం ఆదేశించారు. మధిర మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన నూతన భవన నమూనాలను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ క్రమంలో స్థానికులు మంచి నీరు,వాహనాల రాకపోకల విషయంలో ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఒకవైపు మరోవైపు వేగంగా నాణ్యతతో పనులు చేపట్టేందుకు మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్ వారి సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.మున్సిపల్ వార్డుల వారీగా పరిస్థితిని డిప్యూటీ సీఎం సమీక్షించారు.నిర్లక్ష్యంగా ఉంటే కఠిన నిర్ణయాలు కూడాఉంటాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# పల్లె అభివృద్ధికి ఓటెయ్యండి

- **నేడే తొలివిడత**
- **గ్రామపంచాయతీ ఎన్నికలు**

**లక్షెట్టిపేట, డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**




నేడే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు. పల్లె అభివృద్ధికి బాధ్యతగా ఓటేయండి. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే మంచి నాయకుడిని ఎంచుకోండి. రాజ్యాంగం కల్పించిన 'ఓటు హక్కు'ని వినియోగించుకోవాలి. నాయకులు, పాలకులు, అధికారుల కంటే ఈ ఒక్కరోజు మీరు ఎంతో శక్తిమంతులు. ఇటు నేతలు, అటు పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించే సత్తా ఒక్క ఓటుకే ఉంది. దీనిని సద్వినియోగం చేసుకోండి.పల్లెల్లో ఎవరికి ఏ కష్టమొచ్చినా ముందు గుర్తుకొచ్చేది సర్పంచి, ఉప సర్పంచి, వార్డు సభ్యులు. ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణకు గ్రామ పంచాయతీని సందర్శించే ఏ అధికారి అయినా పాలకవర్గంతో మమేకం కావాల్సిందే. అంతటి గొప్ప స్థానంలో కూర్చునే వాళ్లని మనం ఎన్నుకోబోతున్నాం. ఓటు వేయడానికి ముందు ఒక్క క్షణం ఆలోచించండి. ప్రలోభాలకు లొంగితే రోడ్లు రావు, తాగునీటి ఎద్దడి తీరదు, పారిశుద్ధ్యం సమస్య గట్టెక్కదు. ఊర్లు కంపు కొడతాయి. అందుకే ప్రతి ఒక్కరూ మీ ఓటే శాసనమని గుర్తించండి. బాధ్యతతో ఓటు వేయండి.పల్లెకు పట్టాభిషేకం చేయండి.